క్లుప్తంగా

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



డిచ్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పరీక్షా కేంద్రంలో రోల్ నంబర్లు వేస్తున్న సిబ్బంది

డిచ్‌పల్లి: మండలంలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాల్లో బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్, తెలంగాణ మోడల్ జూనియర్ కాలేజ్, ఎస్పీఆర్ జూనియర్ కాలేజ్, ధర్మారం(బి) లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కాలేజ్ లలో పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పించినట్లు చీఫ్ సూపరింటెండెంట్లు తెలియజేశారు.

గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి



ఎమ్మెల్యేను కలిసి విన్నవిస్తున్న జక్రాన్‌పల్లి వీడీసీ సభ్యులు

జక్రాన్‌పల్లి: : గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ జక్రాన్‌పల్లి వీడీసీ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి విన్నవించారు. మంగళవారం నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి విన్నవించారు. గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించి నిధుల మంజూరుకు హామీ ఇచ్చినట్లు వీడీసీ సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సారెడ్డి, రూరల్ యూత్ అధ్యక్షుడు సొప్పరి వినోద్, వీడీసీ సభ్యులు వసంత్‌రావు, నట్ట తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబురాలు

సిరికొండ: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్య ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో మంగళవారం సంబురాలు చేసుకున్నారు. టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. పార్టీ మండలాధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్, రంజిత్‌రెడ్డి, గోవింద్, సతీష్, మహేందర్, కిరణ్, మారుతి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిశితలో విద్యార్థులకు సెమినార్

నిజామాబాద్ అర్బన్ : నిశిత డిగ్రీ కళాశాలలో మంగళవారం డిపార్టుమెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కృత్రిమ మేధపై మంగళవారం డాటా సైంటిస్ట్ దుర్గా ప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నిఖిల్, చీఫ్ ప్యాట్రన్ వినయ్‌కుమార్, కోఆర్డీనేటర్ రాజు, ప్రిన్సిపల్ స్వప్న, కంప్యూటర్ సైన్స్ డిపార్టుమెంట్ హెచ్‌వోడీ ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బోరుబావి తవ్వకం పనులు ప్రారంభం

సిరికొండ : మండలంలోని కొండాపూర్ గ్రామంలో తాగు నీటి సౌకర్యం కోసం కొత్తగా బోరు బావిని మంగళవారం తవ్వించారు. ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశాలతో రెండు బోరు వేయించి, మోటారు అందించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నీరటి శ్రీధర్, ఆకుల జగన్, గౌస్, బుచ్చన్న, చంద్రాగౌడ్, జీవన్‌నాయక్, కిషోర్‌గౌడ్ పాల్గొన్నారు.

బీకేఎస్ జాతీయ అధ్యక్షుడికి సన్మానం



సాయిరెడ్డిని సన్మానిస్తున్న స్వామి యాదవ్

సుభాష్‌నగర్: భారతీయ కిసాన్ సంఘ్ (బీకేఎస్) జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన మొట్టమొదటి తెలంగాణ వాసి కొండెల సాయిరెడ్డిని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, బీజేపీ నగర మాజీ అధ్యక్షుడు యెండల సుధాకర్ మంగళవారం సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యం నుంచి ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన సాయిరెడ్డి అంచలంచెలుగా ఎదిగారని, దశాబ్దాల పోరాటానికి ఫలితంగా జాతీయ అధ్యక్షుడు కావడం జిల్లాకే గర్వకారణమన్నారు. సాయిరెడ్డి నేతృత్వంలో దేశంలోని అన్ని గ్రామాలకు భారతీయ కిసాన్ సంఘ్ విస్తరించాలని వారు ఆకాంక్షించారు.

ఇరుకు సందులు.. రోడ్లమీదనే వ్యాపారాలు

- ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని బల్దియా అధికారులు



రోడ్డుమీద పెట్టిన డబ్బా



ఇరుకుగా మారిన పిక్చర్‌ప్యాలెస్ వీధి

నిజామాబాద్ సిటీ : మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో ఇరుకుసందుల్లో రోడ్లమీదనే వ్యాపార సామగ్రి ఉంచుతున్నారు. దీంతో తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తున్నాయి. వ్యాపారులు మున్సిపల్ అధికారులు నిబంధనలు పట్టించుకోవడం లేదని ఆరోపణలున్నాయి. నగరంలోని పిక్చర్‌ప్యాలెస్ వీధి, నెహ్రూ పార్కు వీధి, శంభునిగుడి, అహ్మద్‌పుర, పూసల గల్లీ, గంజ్ మార్కెట్, బోధన్ బస్టాండ్ ఏరియా ప్రాంతాల్లో ఇరుకుసందుల్లో వ్యాపారం జోరుగా కొనసాగుతోంది. పలు షాపులను నిర్వహిస్తు రోడ్లను కబ్జాచేస్తున్నారు. దుకాణం ముందు తమ సామన్లు పెట్టుకుంటూ వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఇటీవల ఓ మిర్చీషాపు వ్యక్తి ఏకంగా రోడ్డుమీదనే డబ్బాపెట్టాడు. ఈవిషయమై బల్దియా అధికారులకు ఫిర్యాదు చేస్తే వారూ స్పందించలేదు. శానిటరీ సూపర్‌వైజర్ సాజిద్ అలీకి ఫిర్యాదు చేస్తే మా పని కాదని టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేయమని సూచిస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ వారికి ఫిర్యాదుచేస్తే రేపుమాపు అని తప్పించుకుంటున్నారు.

రోడ్ల మీద విక్రయాలు చేయవద్దు

బల్దియాపరిధిలో ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే చర్యలు తప్పవు. దుకాణదారులు ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేయవద్దు. ఇరుకు వీధుల్లో రోడ్డును ఆక్రమించవద్దు. ఫిర్యాదులు వస్తే చర్యలు కఠిన చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాస్, ఏసీపీ, టౌన్‌ప్లానింగ్

కొౌమురయ్య గెలుపు కాంగ్రెస్‌కు చెంప పెట్టు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ధన్‌పాల్, దినేష్ పటేల్ కులాచారి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య గెలుపు కాంగ్రెస్‌కు చెంప పెట్టు అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మేధావులైన ఉపాధ్యాయులు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వం హామీల అమలుపై దృష్టి సారించాలని సూచించారు. నిజామాబాద్ తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో నగరంలోని ప్రగతినగర్‌లోగల పాటిదార్ భవన్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ వందన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కొమురయ్య విజయానికి కష్టపడిన తపస్ సంఘ నాయకులు, బీజేపీ కాషాయ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, మేధావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, సంఘాల ప్రతినిధులను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి, తపస్ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి భట్టు బద్రినాథ్ నాయకులు కొండా ఆశన్న, రెంజర్ల నరేష్, బీజేపీ నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలి



సిరికొండలో మాట్లాడుతున్న వెంకటస్వామి

- రిజర్వేషన్లు 9 నుంచి 11 శాతానికి పెంచాలి
- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి వెంకట స్వామి

మోపాల్(నిజామాబాద్‌రూరల్)/సిరికొండ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన నివేదికను సవరించి 9 నుంచి 11 శాతానికి రిజర్వేషన్లు పెంచి మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి ఇంజ వెంకట స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగ ఉప కులాలకు న్యాయం జరిగే వరకూ మందకృష్ణ మాదిగ పోరాటం కొనసాగుతోందని తెలిపారు. 6న జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పూర్తిస్థాయి నివేదికను తెప్పించుకుని జనాభాకు తగ్గట్టు రిజర్వేషన్ల వర్గీకరణ పెంచాలన్నారు. అలాగే సిరికొండలో ఎమ్మార్పీఎస్ మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణలో లోపాలను సవరించాలని డిమాండ్‌చేశారు. ఈనెల 4 నుంచి 10వ తేదీవరకూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారన్నారు.ఈమేరకు జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి నాగభూషణం, జాతీయ మహిళా నాయకురాలు యమున, జిల్లా ప్రధాన కార్యదర్శి పిప్పెర సంజీవ్ మోపాల్ మండల ఇన్‌చార్జి సంగం కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ మాదిగ, సిరికొండ మండలాధ్యక్షుడు దీపక్, నాయకులు గంగాధర్, శేఖర్, మల్లేష్, నర్సయ్య, రవీందర్, ,నక్క రాజేందర్, డప్పు నర్సయ్య, సంగెం కిష్టయ్య తదితరులున్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



జక్రాన్‌పల్లిలో మాట్లాడుతున్న డీఈవో అశోక్

జక్రాన్‌పల్లి: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని డీఈవో అశోక్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈవో ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లింగన్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అవగాహన



కమలాపూర్‌లో అవగాహన కల్పిస్తున్న అధికారులు

డిచ్‌పల్లి: మండలం కమలాపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహనిర్మాణ లబ్ధిదారులకు మంగళవారం హౌసింగ్, మండల అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. హౌసింగ్ ప్రాజెక్టు డైరక్టర్ ప్రభు, మండల ప్రత్యేకాధికారి యోహాన్, ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్, హౌజింగ్ ఏఈ డీ.సత్యనారాయణ లు లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 113 మంది లబ్ధిదారులున్నట్లు తెలిపారు. పాత ఇళ్లకు, ఇప్పటికే నిర్మాణం పూర్తయిన వాటికి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం వర్తించదని అధికారులు స్పష్టం చేశారు. అలాగే లబ్ధిదారులుగా ఎంపికైన వారు అనర్హులుగా తేలితే పథకాన్ని రద్దు చేస్తారని తెలిపారు. ఇందిరమ్మ గృహ పథకంలో ఎంపికైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కోసం ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ అందాల పోటీలను అడ్డుకుంటాం



మాట్లాడుతున్న అరుణ

నిజామాబాద్ సిటీ: మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుందామని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు అరుణ అన్నారు. మంగళవారం పీవోడబ్ల్యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమాజంలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటున్నప్పటికీ, వారికి దక్కాల్సిన ఆర్థిక, రాజకీయ సమానత్వం అందడం లేదన్నారు. హైదరాబాద్‌లో జరిగే 72వ ప్రపంచ అందాల పోటీలను అడ్డుకుంటామన్నారు. నాయకులు భారతి, నీలం లక్ష్మి తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

ముగిసిన రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

నిజామాబాద్ రూరల్: నగరంలోని వినాయక నగర్ 100 ఫీట్ల రోడ్డు సమీపంలో మావురాల రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు. సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. రాత్రికి గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాలు తీశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు రత్నాకర్‌గౌడ్, బుచ్చాగౌడ్, సుదర్శన్‌గౌడ్, పరుశురాం గౌడ్, ఎల్లాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సుభాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బాల హనుమాన్ మందిర్ గుట్టపై ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

నిజామాబాద్ రూరల్: మండలంలోని సారంగాపూర్ 13వ డివిజన్‌లో బాల హనుమాన్ మందిర్ గుట్టపై గల హనుమమాన్ విగ్రహానికి విశ్వ హిందూ పరిషత్ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. కార్యక్రమంలో సహకార్యదర్శి ధాత్రిక రమేష్, వీహెచ్‌పీ సభ్యులు,అర్చకులు యజ్ఞం ప్రవీణ్, వివేకానంద యూత్ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

నిజామాబాద్ రూరల్: నగరంలోని బోర్గాం(పి) వద్ద గల శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో స్వామివారికి మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు టి.అరుణ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి హోమం చేపట్టారు. మధ్యాహ్నం స్వామివారి పల్లకీసేవ నిర్వహించారు. ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

'వారాహి' ఆలయాన్ని సందర్శించిన కమలాక్షి అమ్మవారు



కమలాక్షి అమ్మవారితో మంచాల జ్ఞానేందర్

సుభాష్‌నగర్: నగరంలోని అమ్మనగర్‌లోగల వారాహి మాతా ఆలయాన్ని తమిళనాడుకు చెందిన జగద్గాత్రి కమలాక్షి అమ్మ వారు మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా వారాహి మాతను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నమూనా, పరిసరాలు పరిశీలించారు. ఆమె వెంట ఆలయ వ్యవస్థాపకులు మంచాల జ్ఞానేందర్, డాక్టర్ వెంకట రమణ, ప్రసాద్, పశుపతి శర్మ, హరిదాస్, మంచాల శ్రీలక్ష్మీ, తదితరులు ఉన్నారు.

న్యావనందిలో ఇఫ్తార్ విందు

సిరికొండ: మండలంలోని న్యావనంది గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రవీణ్ ముస్లింలకు మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రంజాన్ ముస్లింలకు ఎంతో పవిత్రమైనదన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



యూనియన్ జెండాలతో కార్మికులు

నిజామాబాద్ సిటీ : జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మోహన్, నర్సింగ్‌రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించి, 55 సంవత్సరాల నిండిన వారికి రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్, నాయకులు భూమన్న, ఎల్లప్ప, మల్లేష్, శ్రీనివాస్, అశోక్, రమేష్, రాజు, విజయ్, సురేష్, రవి పాల్గొన్నారు.

విద్యార్థినులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి



నాప్‌కిన్ మిషన్లు అందిస్తున్న జిల్లా జడ్జి సునీత

ఎడపల్లి(బోధన్): విద్యార్థినులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా జడ్జి సునీత కుంచాల అన్నారు. మండలకేంద్రంలో జిల్లా లీ గల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో శానిటరీ నాప్‌కిన్, వెండింగ్ మిషన్లపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. అనంతరం విద్యార్థినులకు నాప్‌కిన్ మిషన్లు అందజేశారు. మండల కేంద్రంలోని రిటైర్డ్ టీచర్ స రోజమ్మ తొమ్మిది బాలికల గురుకుల పాఠశాలలకు నాప్‌క్విన్, వెండింగ్ మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి పద్మావతి, బోధన్ జడ్జి రవికుమార్, టీచర్లు తదితరులు ఉన్నారు.

క్షేత్రస్థాయి సిబ్బందికి టోపీలు పంపిణీ



సుభాష్‌నగర్: నగరంలోని బోర్గాం డి–7 సెక్షన్ పరిధిలోగల క్షేత్రస్థాయి సిబ్బందికి లైన్‌మెన్ దివస్ పురస్కరించుకుని టోపీలు, చేతి రుమాళ్లను ఏఈ బాబా శ్రీనివాస్ మంగళవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా బాబా శ్రీనివాస్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆర్టిజన్, లైన్‌మెన్, అసిస్టెంట్ లైన్‌మెన్, జూనియర్ లైన్‌మెన్, ఆన్ మ్యాన్ కార్మికుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	87,700	వెండి(కిలో)	100,000
22 క్యారెట్స్	81,862	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	50	70	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	50	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	50	70
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఛావా(హిందీ)-11.00.4.40.7.30. 10.20 - అగత్యా(తెలుగు)-1.40
స్క్రీన్-2	అగత్యా(తెలుగు)-11.00, 4.40 మజాకా(తెలుగు)-1.45, 7.35, 10.30
స్క్రీన్-3	గార్డ్(తెలుగు)-10.50 రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్(తెలుగు)-1.40, 7.30 శబ్దం(తెలుగు)-4.40, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఛావా(హిందీ)-10.05 మజాకా(తెలుగు)-1.25 టర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-4.30, 7.40, 10.50
స్క్రీన్-2	మజాకా -10.00,4.15 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-1.05 ఛావా(హిందీ)-7.20, 10.40
స్క్రీన్-3	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-9.40 ఛావా(హిందీ)-12.50 తండేల్(తెలుగు)-4.10, 10.20 మజాకా(తెలుగు)-7.15
స్క్రీన్ -4	ఓయ్(తెలుగు)-10.05 జాబిలమ్మ నీకు అంత కోపమా(తెలుగు)-1.30 ఛావా(హిందీ)-4.20 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)- 7.40 మజాకా(తెలుగు)-10.40
లలితామహల్	తండేల్(తెలుగు)
దేవి	మజాకా(తెలుగు)
నటరాజ్	ఛావా(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

జిల్లాస్థాయి సృజన టెక్నికల్ ఫెస్టివల్



సోలార్ సిస్టంను వివరిస్తున్న విద్యార్థులు

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం జిల్లా స్థాయి సృజన టెక్నికల్ ఫెస్టివల్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. సాంకేతిక ప్రదర్శనలో భాగంగా మెకానిక్ ఇంజినీరింగ్ డిప్లమా విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించి, వాటి పనితీరును వివరించారు. జిల్లాలోని నందిపేట, కోటగిరి, నిజామాబాద్, నవీపేట, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను ప్రదర్శించి విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా లక్కంపల్లి గ్రామ శివారులోని ఫుడ్ పార్క్ పరిశ్రమ మేనేజర్ ఎం.సతీష్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించి రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాజెక్టులను ఎంపిక చేశారు. ప్రిన్సిపల్ ఎస్.రాజ్‌కుమార్, విభాగాధిపతులు కిషోర్, లావణ్య, లక్ష్మణ్ శాస్త్రి, పరిపాలన అధికారి తులసీరామ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



వేల్పూర్: సైబర్ మోసాలపై బాలికలు అప్రమ త్తంగా ఉండాలని పోలీసుశాఖ షీటీం సభ్యులు పేర్కొన్నారు. వేల్పూర్ ఉన్నత పాఠశాలలో వారు మంగళవారం అవగాహన కల్పించారు. కానిస్టేబుల్స్ ఇన్‌చార్జి హెచ్‌ఎం శైలజ, విద్యార్థినులు పాల్గొన్నారు.

వడ్డె ఓబన్న విగ్రహ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేసిన వడ్డెర సంఘం నాయకులు

నిజామాబాద్ నాగారం : నగరంలో నాగారంలో జిల్లా వడ్డెర సంఘం భవన స్థలంలో మంగళవారం నాయకులు వడ్డె ఓబన్న విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు మక్కల గోపాల్, ఉపాధ్యక్షులు శివాజీ, కోశాధికారి శ్రీను, ప్రధాన కార్యదర్శి అలుకుంట సాయి బాబా, సంయుక్త కార్యదర్శి సాయికుమార్, డైరెక్టర్లు మహేశ్, వెంకటేశ్, యాదగిరి, ప్రసాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.